క్లుప్తంగా

విద్యార్థులను ఎస్సీ వసతిగృహాల్లో చేర్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న తిరుమలేష్

మోత్కూరు : రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ సంక్షేమ వసతిగృహాల్లో అనేక సదుపాయాలు కల్పిస్తుందని, విద్యార్థులను చేర్పించే విధంగా ఉపాధ్యాయులు కృషిచేయాలని ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ జిల్లా సభ్యుడు దాసరి తిరుమలేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలను సందర్శించి మాట్లాడారు. ఆయన వెంట ఉపాధ్యాయులు డి.వెంకటయ్య, దుర్గాప్రసాద్, రాంరెడ్డి ఉన్నారు.

నంది అవార్డు గ్రహీత చంద్రశేఖరశాస్త్రికి సన్మానం



సన్మానిస్తున్న సర్పంచ్ తదితరులు

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలోని శ్రీసాయిబాబా దేవాలయ పురోహితుడు చంద్రశేఖరశాస్త్రిని ఇటీవల వేద వైదిక విభూషణ రత్న నంది అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో అవార్డు గ్రహీత చంద్రశేఖర శాస్త్రిని గ్రామస్తులు శనివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, ఉపసర్పంచ్ నవ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

బీసీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చంద్రశేఖర్‌గౌడ్



జ్ఞానేశ్వర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న చంద్రశేఖర్‌గౌడ్

భువనగిరి : పట్టణానికి చెందిన దూసరి చంద్రశేఖర్‌గౌడ్‌ను టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ శనివారం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఆయనకు నియామకపత్రాన్ని అందజేశారు. తన నియామకానికి సహకరించిన పార్టీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపతి సతీష్‌కుమార్, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు కృష్ణాచారి, పట్టణ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తాకు కృతజ్ఞతలు తెలిపారు.

బాలికలు చదువుల్లో రాణించాలి



మహితను సన్మానిస్తున్న నాయకులు

ఆలేరురూరల్ : బాలికలు చదువుల్లో రాణించాలని డీవైఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి చిన్న రాజేష్, ఎస్‌ఎఫ్‌ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ అన్నారు. పట్టణానికి చెందిన మొరిగాడి మహిత ఎంబీబీఎస్‌లో ఉచిత సీటు సాధించడంతో ఆమెకు శనివారం అభినందనలు తెలిపి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో రామకృష్ణ విద్యాలయం ప్రిన్సిపల్ బండిరాజుల శంకర్, రమేష్, గణేష్, విప్లవ్, భాస్కర్, జయమ్మ, వాణిశ్రీ, అన్నపూర్ణ, ప్రసన్నలక్ష్మి, సిద్దులు తదితరులు ఉన్నారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత



విరాళం అందజేస్తున్న హరిశంకర్‌గౌడ్

యాదగిరిగుట్ట రూరల్ : ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుదగాని హరిశంకర్ గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని జంగంపల్లిలో దుర్గమాత, బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులకు రూ.20వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో గుండ్ల మల్లారెడ్డి, నాయకులు రచ్చ శ్రీనివాస్, కిషన్ నాయక్, నర్సింహగౌడ్, రామచారి, దానయ్య, మల్లారెడ్డి, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

చెక్కు అందజేత

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని వంగపల్లి గ్రామానికి చెందిన ఒగ్గు కిష్టయ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.60వేల చెక్కును స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు శనివారం అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు రేపాక స్వామి, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అచ్చిన కృష్ణస్వామి, ఒగ్గు మల్లయ్య, యూత్ అధ్యక్షులు ఎండీ అజ్జు, యాదగిరి, అనిల్ గౌడ్, నవీన్, ఆంజనేయులు, శ్రీను పాల్గొన్నారు.

ప్రారంభానికి సిద్ధంగా ఓపెన్ జిమ్‌లు

- ఒక్కో జిమ్ రూ.2లక్షలతో ఏర్పాటు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

బీబీనగర్ : ఇప్పటి వరకు పట్టణ ప్రాంతాల్లోని పార్కుల్లో, ఇతర వ్యాయామశాలల్లో దర్శనమించే జిమ్‌లు ఇప్పుడు గ్రామాలతో పాటు గిరిజన తండాలలో సైతం దర్శనమివ్వనున్నాయి. శారీరక దేహాదారుఢ్యాన్ని పెంపొందించుకోవడంతో పాటు ఆరోగ్య సంరక్షణ కోసం దోహదపడే ఓపెన్ జిమ్‌ల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టడంతో గ్రామాల్లో జిమ్‌ల ఏర్పాటు పనులు చురుగ్గా సాగుతున్నాయి.



భట్టుగూడెంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్



జమీలాపేటలోని ఓపెన్ జిమ్‌ను పరిశీలిస్తున్న ఎంపీపీ

మండలంలోని 17గ్రామాల్లో ఏర్పాటు..

మండలంలో 34గ్రామపంచాయతీలు ఉండగా ఇప్పటి వరకు 17గ్రామాల్లో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేస్తున్నారు. వెంకిర్యాల, పల్లెగూడెం, రుద్రవెల్లి, చిన్నరావులపల్లి, బ్రహ్మణపల్లి, రహీమ్‌ఖాన్‌గూడెం, భట్టుగూడెం, రామునిగుండ్లతండా, గుర్రాలదండి, మాదారం, ముగ్దుంపల్లి, రాఘవాపురం, రావిపహాడ్, రావిపహాడ్‌తండా, నెమురగొముల, జమీలాపేట, రహీమ్‌ఖాన్‌గూడెం గ్రామాల్లో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేయగా జంపల్లి గ్రామంలో స్థలం ఎంపిక కాకపోవడంతో జిమ్‌ను ఏర్పాటు చేయలేదు, మొత్తం 18గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లు త్వరలో ప్రారంభించనున్నారు.

ఒక్కో జిమ్‌కు రూ.2లక్షలు వెచ్చింపు..

ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు అవుతున్న ఒక్కో ఓపెన్ జిమ్‌కు రూ.2లక్షల ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి కేటాయించారు. ఓపెన్ జిమ్‌లను నాలుగు రకాల వ్యాయామ పరికరాలను ఏర్పాటు చేశారు. 18గ్రామాల్లో 2021–22కు సంబంధించిన ఎస్‌డీఎఫ్ నిధులను ఓపెన్ జిమ్‌లకు నిధులు కేటాయించగా కొన్ని గ్రామాల్లో గ్రామసభల తీర్మాణంతో ఓపెన్ జిమ్‌లకు బదులుగా ఇతర అభివృద్ధి పనులకు వినియోగిస్తున్నారు.

ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి

మండలంలోని ఎస్‌డీఎఫ్ నిధుల ద్వారా 18గ్రామాల్లో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. ఒక్కో జిమ్ ఏర్పాటుకు రూ.2లక్షలు నిధులు మంజూరు చేశారు. 17గ్రామాల్లో జిమ్‌ల ఏర్పాటు పూర్తి కాగా జంపల్లిలో స్థల విషయంలో ఏర్పాటు కాలేదు, జిమ్‌ల పరికరాలు బిగింపులు పూర్తికావడంతో ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి.

– నర్సింహారెడ్డి, ఇన్‌చార్జ్ పీఆర్ ఏఈ బీబీనగర్

జిమ్‌ల ఏర్పాటు మంచి నిర్ణయం



గ్రామాల్లో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేసేలా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చాలా బాగుంది. పట్టణాల్లో మాత్రమే అందుబాటులో ఉండే జిమ్‌లు ఇప్పుడు గ్రామాల్లో అందుబాటులో ఉండడంతో యువకులు సద్వినియోగం చేసుకోనున్నారు. ఒక వైపు పల్లె ప్రకృతి వనం మరో వైపు ఓపెన్ జిమ్‌ల ఏర్పాటుతో గ్రామాల్లో చక్కటి ఆహ్లాదం కనిపిస్తుంది. ఆరోగ్య సంరక్షణకు దోహదపడే జిమ్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

– మంచాల రవికుమార్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు, రహీమ్‌ఖాన్‌గూడెం

ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపాలిటీ రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో ఆయన పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆ వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, వైస్‌చైర్మన్ చింతల కృష్ణయ్య, 9వ వార్డు కౌన్సిలర్ నలమాస వెంకటేష్, కొలుపుల నాగరాజ్, కిరణ్, శ్రీనివాసరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, నాగు, తదితరులు పాల్గొన్నారు.



డ్రెయినేజీని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



గుండాల : ఎంపీ కోమటిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన షర్ఫొద్దీన్

గుండాల : మండలానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ.షర్ఫొద్దీన్ బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసి శనివారం ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య, పీసీసీ మెంబర్ అండెం సంజీవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరిగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం, స్థానిక నాయకులు ఎ.యాదగిరి, పి.వెంకన్న, ఎ.భాస్కర్, ఎంపీటీసీ నరేష్, సర్పంచ్ డెన్నిస్‌రెడ్డి పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని తుంబాయితండాకు చెందిన పలువురు బీజేపీ నాయకులు శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు చలమల్ల కృష్ణారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువాలు ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో జరుపుల జగన్, కాట్రోత్ కిషన్, లక్ష్మి, బద్దు, రాజు, శ్రీను ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్, మందుగుల బాలకృష్ణ, నాను, జింకల మారయ్య, సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి, వెంకటేశం, స్వామి, నర్సింహ తదితరులున్నారు.

ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

భువనగిరి : ముదిరాజ్ కులస్తులపై ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శనివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని వినాయక చౌరస్తా వద్ద ఆయన ఫ్లెక్సీని దహనం చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్టల అశోక్ మాట్లాడారు. ముదిరాజ్ కులానికి చెందిన వ్యక్తిపై దాడి చేసి అనుచిత వ్యాఖ్యలు చేసిన కౌశిక్‌రెడ్డిని వెంటనే బర్తరఫ్ చేయాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పెంట నర్సింహ, సోమయ్య, అశోక్, విజయ్, సత్యనారాయణ, బాలరాజు, జహంగీర్, కొండల్, ఆనంద్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : పట్టణంలో ముదిరాజ్ సంఘం నాయకులు శనివారం ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ముదిరాజ్‌లపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం అరికట్టాలని, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షుడు వంగపల్లి అరుణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఆకుల గిరిబాబు, పల్లెపాటి రాంనర్సయ్య, కృష్ణ, నరేందర్, వెంకటేష్, నర్సింహ, రాజు, సురేష్, గంగారామ్, జానీ, తదితరులున్నారు.

చౌటుప్పల్ : ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం పట్టణంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కౌశిక్‌రెడ్డి ఫ్లెక్సీని దహనం చేశారు. అనంతరం ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకుడు పాశం సంజయ్‌బాబు మాట్లాడారు. కార్యక్రమంలో జింకల కృష్ణ, కానుగు శేఖర్, దేప శ్యాంసుందర్, రమేష్, రవితేజ, శ్రీకాంత్, రాజేందర్, మల్లేష్, వెంకటమురళి, శివ, శ్రీకాంత్ ఉన్నారు.



బొమ్మలరామారం : కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మతో ధర్నా చేస్తున్న నాయకులు

బొమ్మలరామారం : ముదిరాజ్ సామాజిక వర్గాన్ని కించపరిస్తూ వారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం నాయకులు శనివారం దహనం చేశారు. కార్యక్రమంలో కుషంగల సత్యనారాయణ, గొడుగు చంద్రమౌళి, బల్‌రామ్, గణేష్, ప్రభాకర్, రామకృష్ణ, గణేష్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : ముదిరాజ్ కులస్తులపై ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం పట్టణంలోని నేతాజీ చౌరస్తాలో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యదర్శి శెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ.. కౌశిక్‌రెడ్డి ముదిరాజ్‌లకు వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గుండ్ల భాస్కర్, యువజన అధ్యక్షుడు సొప్పరి పాండు, మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు జినుకల బస్వయ్య, బడె బాలరాజు, పులమోని బస్వరాజ్, పట్టణ అధ్యక్షుడు జినుకల కుమార్, వనం వెంకటయ్య, యాదయ్య, రామచంద్రం, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్టలో పాడి కౌశిక్‌రెడ్డి ఫ్లెక్సీని దహనం చేస్తున్న నాయకులు

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- ఆలేరు సివిల్ కోర్టు జడ్జి సూర సుమలత

ఆలేరురూరల్ : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆలేరు సివిల్ కోర్టు జడ్జి సూర సుమలత అన్నారు. శనివారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆమె పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాల, సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల (ఆర్‌పీఆర్‌పీ), ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని వంటశాలలు, బాలికల పడక గదులను, మరుగుదొడ్లను పరిశీలించి బాలికల పాఠశాలలో మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండడంతో అసహనం వ్యక్తం చేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. వర్షాకాలంలో అంటువ్యాధులు రాకుండా పరిశరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పేద కుటుంబాలకు చెందిన పిల్లలే వసతిగృహాల్లో చదువుకుంటారని, వారికి నాణ్యమైన భోజనం అందించాలని ప్రిన్సిపల్స్‌కు సూచించారు. మైనార్టీ బాలికల పాఠశాలలో భోజనం చేసి బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట ఎస్‌ఐ వెంకటశ్రీను, ప్రిన్సిపల్ ఎస్.సునీత, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

గురుకుల పాఠశాల తనిఖీ

మోటకొండూర్ : మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలను ఆలేరు కోర్టు జడ్జి సూర సుమలత శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో తరగతి గదులు, వంటశాల, మరుగుదొడ్ల నిర్వహణ, విద్యా బోధనను పరిశీలించారు. ఆమె వెంట ప్రిన్సిపాల్ జ్యోతి, ఎస్‌ఐ తేజంరెడ్డి, ఏటీపీ భాగ్యలక్ష్మి, గీత, నవనీత, అరుణ, జాన్‌రెడ్డి ఉన్నారు.



ఆలేరురూరల్ : భోజనాలను పరిశీలిస్తున్న జడ్జి సుమలత

మోడల్ స్కూల్..

గుండాల : మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్‌ను శనివారం ఆలేరు కోర్టు జడ్జి సూర సుమలత తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మూత్రశాలలు, పాఠశాలల తరగతి గదులను పరిశీలించారు. ఆమె వెంట మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ కె.సురేష్‌బాబు, ఎస్‌ఐ డి.వెంకన్న, పాఠశాల సిబ్బంది ఉన్నారు.



చౌటుప్పల్ : గురుకులంలో బియ్యం నాణ్యతను పరిశీలిస్తున్న జడ్జి మహతి వైష్ణవి

లక్ష్యాన్ని నెరవేర్చుకోవాలి : మహతి వైష్ణవి

చౌటుప్పల్ : విద్యార్థులు ఇష్టంతో చదివి తమ లక్ష్యాన్ని నెరవేర్చుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి మహతి వైష్ణవి అన్నారు. స్థానిక బాలికల గురుకుల పాఠశాలను శనివారం ఆమె సందర్శించి తరగతి గదులు, వసతిగృహం పరిసరాలు, వంటశాలను పరిశీలించారు. బియ్యం, ఇతర ఆహారపదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. అనంతరం తరగతి గదుల్లో విద్యార్థినులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బంగారు భవిష్యత్ కోసం క్రమశిక్షణ, పట్టుదలతో చదవాలని సూచించారు. ఆమె వెంట ప్రిన్సిపల్ కె.సరోజమ్మ, ఎస్‌ఎంసీ చైర్మన్ చింతల సాయిలు, ఉపాధ్యాయినులు, విద్యార్థినులు, తదితరులు ఉన్నారు.

కేంద్ర పథకాలపై బీజేపీ ఇంటింటి ప్రచారం

గుండాల : మండలంలోని గంగాపురంలో ప్రధాని నరేంద్రమోదీ 9సంవత్సరాల్లో చేసిన అభివృద్ధిపై ప్రజలకు శనివారం ఇంటింటా తిరిగి వివరించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షుడు మరాటి బీరప్ప, జె.మదన్‌మోహన్‌రెడ్డి, రమేష్, చంద్రశేఖర్, నర్సింహ, యాకస్వామి, శ్రీను పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలో బీజేపీ పార్టీ శక్తి కేంద్రాల ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నాయకుల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనూరి వీరారెడ్డి పాల్గొని ప్రధాని నరేంద్రమోదీ తొమ్మిదేళ్లలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై వివరించారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు జక్కలి విక్రమ్, శివాజీ, ఉప్పల లింగస్వామి, బూస శ్రీనివాస్, రాజు, జగత్‌కుమార్ ఉన్నారు.



గుండాల : ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

లయన్స్‌క్లబ్ సహకారం అభినందనీయం

చౌటుప్పల్ : విద్యార్థులకు లయన్స్‌క్లబ్ అందిస్తున్న సహకారం అభినందనీయమని ఏసీపీ మొగిలయ్య అన్నారు. మండల పరిధిలోని అంకిరెడ్డిగూడెంలో మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దాతల సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఐ దేవేందర్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కాసుల వెంకటేశం, ప్రతినిధులు దాచేపల్లి ప్రకాష్, కొసనం రాంరెడ్డి, గోశిక కరుణాకర్, రమేష్, అత్తర్‌పాష, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.



బ్యాగులు పంపిణీ చేస్తున్న ఏసీపీ మొగిలయ్య

ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



భువనగిరి : డీఈఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఏబీవీపీ నాయకులు

భువనగిరి : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బోడ బుచ్చిబాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని డీఈఓ కార్యాలయం ఎదుట సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. గుర్తింపు లేకుండా పాఠశాలలను నడిపిస్తున్న వారిపై క్రిమినల్ కేసులను పెట్టాలన్నారు. రాష్ట్రంలో మూసివేసిన 8624 పాఠశాలలను తిరిగి ప్రారంభించాలన్నారు. అనంతరం డీఈఓ కె.నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నల్లగొండ విభాగ్ కన్వీనర్ సామల సాయి, సాయిరాం, సాయికిరణ్, మధు, సంపత్, కరుణాకర్, అనిల్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

అధిక ఫీజులను అరికట్టాలి

ఆలేరురూరల్ : పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో వసూలు చేస్తున్న అధిక ఫీజులను అరికట్టాలని ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ మాజీ కార్యదర్శి మంగ అరవింద్, డీవైఎఫ్‌ఐ జిల్లా కమిటీ సభ్యుడు ఎలుగల శివ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం పట్టణంలో ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పలు పాఠశాలలో విద్యా అర్హతలు లేకున్నా సిబ్బందిని నియమిస్తున్నారని అన్నారు. అనంతరం ఎంఈఓకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సుధగాని నవీన్, అజయ్, సంపత్, రమేష్, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలి



మున్సిపల్ మేనేజర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని శ్రీమిత్ర ఎస్టేట్‌లో మున్సిపల్‌కు కేటాయించిన 4ఎకరాల 81సెంట్ల ఖాళీస్థలం అన్యాక్రాంతమైందని, అక్రమార్కులు ప్లాట్లు వేసి విక్రయించుకుంటున్నారని వెంటనే ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని కోరుతూ శనివారం కాంగ్రెస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాసస్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోర్ కమిటీ కన్వీనర్ భారత లవకుమార్ మాట్లాడుతూ.. శ్రీమిత్ర వెంచర్‌లో ఇటీవల రద్దయిన 7వేల గజాల మున్సిపల్ స్థలాన్ని కూడా మున్సిపల్ అధికారులు వెంటనే స్వాధీనం చేసుకోవాలని కోరారు. వినతిప్రతం అందజేసిన వారిలో నాయకులు గునిగంటి వెంకటేష్, ముప్పిడి శ్రీను, అనిల్, బాబు, కుమార్, చందు, బాలకృష్ణ, నరేందర్‌రెడ్డి ఉన్నారు.

రక్తదానం చాలా గొప్పది

భువనగిరి : అన్ని దానాల కన్న రక్తదానం చాలా గొప్పదని ఏసీపీ సాయిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్ర ఆస్పత్రి వద్ద హోటల్ వివేరా కార్మికులు, ఇతరులచే రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రక్తదానం చేసేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు సద్ది వెంకట్‌రెడ్డి, కార్యదర్శి పక్కీర్ కొండల్‌రెడ్డి, లక్ష్మీనరసింహారెడ్డి, జంపాల అంజయ్య, ఆర్టీఓ కార్యాలయ పరిపాలన అధికారి మందడి ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న ఏసీపీ వెంకట్‌రెడ్డి

గృహలక్ష్మి పథకం మార్గదర్శకాలను సవరించాలి

మోత్కూరు : రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకం పేరిట ప్రకటించిన మార్గదర్శకాలను సవరించాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని దత్తప్పగూడెంలో నిర్వహించిన పార్టీ గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. గృహలక్ష్మి పథకంలో విడుదల చేసిన మార్గదర్శకాలు కంటి తుడుపు చర్యగా ఉన్నాయన్నారు. మండలానికి వెయ్యి ఇళ్లు, ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు కేటాయించేలా వాస్తవాలను పరిశీలించి మార్గదర్శకాలను సవరించాలన్నారు. సమావేశంలో మామిడి కృష్ణ, పార్టీ గ్రామ కార్యదర్శి మామిడి పద్మ, నాయకులు దడిపల్లి ప్రభాకర్, పిట్టల చంద్రయ్య, మల్లయ్య, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

- **నేడు ఎమ్మెల్యే పర్యటన**

చౌటుప్పల్ : పట్టణంలో నేడు (ఆదివారం) ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పర్యటించనున్నారని బీఆర్‌ఎస్ పార్టీ మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని 14వ వార్డు పరిధిలోని పలు కాలనీల్లో జరుగుతున్న డ్రెయినేజీ, సీసీ రోడ్డు పనులను పరిశీలించనున్నారని పేర్కొన్నారు.

- **విద్యార్థులకు బస్‌పాస్‌ల పంపిణీ**

రాజాపేట : మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో చదివే వివిధ గ్రామాల విద్యార్థులకు శనివారం యాదగిరిగుట్ట డిపో సిబ్బంది ఉచితంగా బస్‌పాస్‌లను అందజేసినట్లు పాఠశాల హెచ్‌ఎం మల్లెమాల శనివారం తెలిపారు.

- **కొనసాగుతున్న గుర్రపు డెక్క తొలగింపు**

బీబీనగర్ : మండలంలోని మక్తా అనంతారం గ్రామం వద్ద బునాదిగాని కాల్వలో పెరుకుపోయిన గుర్రపు డెక్క ఆకు తొలగింపు పనులను శనివారం ముమ్మరంగా సాగుతున్నాయి. పంట పొలాలకు నీరందకపోవడంతో ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి సహకారంలో పనులు చేపడుతున్నట్లు మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ జైపాల్‌రెడ్డి తెలిపారు.

- **కార్మికుల సమస్యలు పరిష్కరించాలి**

భువనగిరిటౌన్ : గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కార్మిక జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక జేఏసీ ఆధ్వర్యంలో మహాప్రదర్శన నిర్వహించారు. సమస్యలు పరిష్కరించకుంటే జూలై 6నుంచి సమ్మెకు వెళ్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో జేఏసీ జిల్లా కన్వీనర్లు యాదమ్మ, ఈశ్వర్, భిక్షం, యాదగిరి, మల్లయ్య, స్వామి, కృష్ణయ్య పాల్గొన్నారు.

- **కేసు నమోదు**

రాజాపేట : మండలంలోని కుర్రారం వాగునుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. గ్రామానికి చెందిన పరెడ్డి గోపాల్‌రెడ్డి తన వ్యవసాయ భూమిలో వేసుకున్న అడ్డుకట్టను తొలగించి వాగులోని ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని ఈనెల 17న పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

- **కాంగ్రెస్ కో ఆర్డినేటర్‌గా వెంకట్‌రెడ్డి**

సంస్థాన్ నారాయణపురం : సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్, చౌటుప్పల్ మున్సిపాలిటీ, గట్టుప్పల్ (నల్లగొండ జిల్లా) మండలాలకు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల కో ఆర్డినేటర్‌గా మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన గూడూరు వెంకట్‌రెడ్డిని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చలమల్ల కృష్ణారెడ్డి నియమించారు. ఈ సందర్భంగా ఆయనకు శనివారం నియామక పత్రం అందజేశారు.

- **ఆర్గనైజింగ్ సెక్రటరీగా గణేష్**

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన నకిరేకంటి గణేష్‌ను టీఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమిస్తూ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. గణేష్ మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తానని తెలిపారు.

- **రజక బంధు ప్రకటించాలి**

బొమ్మలరామారం : అన్ని రంగాలలో వెనుకబడిన రజక వృత్తిదారులను ఆదుకునేందుకు ప్రభుత్వం రజక బంధు ప్రకటించాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు ముదిగొండ శ్రీనివాస్ కోరారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన రజక వృత్తిదారుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో భరత్‌కుమార్, జెల్లా మల్లేష్, ఎడిజర్ల భూపాల్, లింగం, జంగయ్య పాల్గొన్నారు.

- **చేతికర్రల పంపిణీ**

తుర్కపల్లి : మండలంలోని మోతీరాంతండా గ్రామ పంచాయతీలో ఆరుట్ల కమలాదేవి, రామచంద్రరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం వారి మనుమరాలు మమత తండాలోని వృద్ధులకు చేతి కర్రలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బిచ్చు నాయక్, ఎంపీటీసీ ప్రతిభా రాజేశ్‌నాయక్, రుస్తాపూర్ ఎంపీటీసీ మోహన్‌బాబునాయక్ ఉన్నారు.

- **ఆలయాన్ని ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి**

రాజాపేట : మండంలోని చల్లూరు గ్రామంలో హనుమాన్ దేవాలయాన్ని ధ్వంసం చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని ఈహెచ్‌పీ జిల్లా ప్రచార ప్రముఖ్ పోచంగల్ల బాబు, భజరంగ్ దళ్ జిల్లా గోరక్షక్ ప్రముఖ్ మార్క శ్రవణ్ అన్నారు. దేవాలయాన్ని ధ్వంసం వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం మండల పోలీసులకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మండల సంయోజక్ కోయ అమర్, వీహెచ్‌పీ మండల అధ్యక్షుడు బోగ జ్ఞానేందర్, చింటూ, నాయకులు సందీప్, వినయ్ పాల్గొన్నారు.

- **కుట్టు మిషన్ అందజేత**

ఆలేరురూరల్ : పట్టణంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కుదుదుల భాగ్యలక్ష్మికి సంఘమిత్ర సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం కుట్టుమిషన్ అందజేశారు. కార్యక్రమంలో సంఘమిత్ర సేవా అధ్యక్షుడు బొట్ల సంపత్, కార్యదర్శి కంతుల శంకర్, సంగు భూపతి, మహేష్, కిషన్ పాల్గొన్నారు.

- **నోట్‌పుస్తకాల పంపిణీ**

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాల విద్యార్థులకు శనివారం అన్నపూర్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్‌పుస్తకాలు, పెన్నుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రహీమున్నీసా, ఫౌండేషన్ సభ్యులు బాబుమహేజన్, మహేందర్, అనిల్, కుమార్, పరమేష్, అరవింద్ పాల్గొన్నారు.

- **రోడ్డుకు మరమ్మతులు చేయాలి**

రామన్నపేట : అధ్వానంగా మారిన రామన్నపేట–అమ్మనబోలు రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేయించాలని సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని మునిపంపుల శివారులోని మూడువాగుల వంతెన సమీపంలో ఏర్పడిన గుంతల వద్ద నాయకులు రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో మేడి గణేష్, భిక్షం, శ్రీనివాస్, శివ, భిక్షం, శ్రీనివాస్, నర్సింహ, ఉమాపతి, మధుబాబు పాల్గొన్నారు.